SK1 one NEWS HD

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

RNI APTEL / 2018/76380

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 07 సంచిక : 339 | పేజిలు : 08, వెల రూ. 2 రూ/ | బుధవారం 11-02-2026

## ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలతో మాకు సంబంధం లేదు




- ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి టీడీపీ, జనసేన పార్టీలపై చేసిన వ్యాఖ్యలతో తమకు సంబంధం లేదని ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్ ప్రకటించారు.
- ఆ పార్టీ ఎమ్మెల్యే అయిన ఆదినారాయణరెడ్డి ఇటీవల తిరుపతిలో నిర్వహించిన బీజేపీ కమలవికాసం కార్యక్రమంలో కూటమి ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు.
- రాష్ట్ర ప్రభుత్వం ఇంకా కమ్మగానే ఉందని, మిగతా కులాల వారిని కూడా పట్టించుకోవాలని చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారాయి. మిగతా 2లో

### వరుస అపచారాలు అయినా

## నోరు మెదపని పవన్ కళ్యాణ

ఆలయాల్లో వరుస దుర్ఘటనలు – ప్రభుత్వ వైఫల్యమే
కూటమి ప్రభుత్వం 'హిందూ ద్రోహి'
భక్తుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న చంద్రబాబు
శ్రీశైలంలో శివస్వాములపై లాఠీఛార్జ్ అమానుషం
లాఠీ చార్జ్ చేసిన ఏఎస్పీపై చర్యలు తీసుకోవాలి
నైతిక బాధ్యతగా హోంమంత్రి అనిత రాజీనామా చేయాలి.
కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఆలయాలను, భక్తుల భద్రతను పూర్తిగా గాలికి వదిలేసిందని మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ మండిపడ్డారు.



తాడేపల్లి:కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఆలయాలను, భక్తుల భద్రతను పూర్తిగా గాలికి వదిలేసిందని మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ మండిపడ్డారు. అధికారం చేపట్టిన తొలి ఏడాదే తిరుమలలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లలో విఫలమైన చంద్రబాబు ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఆరుగురు భక్తుల మృతి చెందగా, సింహాచలం చందనోత్సవంలో మిగతా 2లో

అధికారులదే బాధ్యత
సీఎం చంద్రబాబుతో భేటీలో స్పష్టం చేసిన కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్
పెరుగుతున్న ట్రాఫిక్, భవిష్యత్ అవసరాల దృష్ట్యా ప్రభుత్వ ప్రతిపాదన
క్షేత్రస్థాయిలో పర్యటించి పాలన అమలును పరిశీలించాలి
గత ప్రభుత్వ అప్పుల వల్ల అధిక వడ్డీలు చెల్లిస్తున్నామని వెల్లడి
త్వరలో పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ తీసుకురానున్నట్లు ప్రకటన
శ్రీశైల క్షేత్రంలో భక్తుల రద్దీ.. శివస్వాములపై లాఠీఛార్జ్ వివాదాల నేపథ్యంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు.
ఢిల్లీ నుంచి మంత్రులు, సీఎస్, డీజీపీలతో రివ్యూ చేశారు.జిల్లా అధికారులు శ్రీశైల క్షేత్రంలో తీసుకున్న చర్యలను సమీక్షించారు.
మంత్రులు ఆనం, అనిత భక్తులకు చేయాల్సిన ఏర్పాట్లను పర్యవేక్షించాలని ఆదేశించారు.
భక్తులకు వసతి కల్పించడంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.
దీక్షలు వేసుకుని... కష్టపడి ఆలయానికి చేరుకునే భక్తులను అగౌరవపరిచేలా ఎవరూ వ్యవహరించొద్దని అధికారులకు సూచించారు సీఎం చంద్రబాబు.

### భక్తులకు వసతి కల్పించడంపై

## ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**శ్రీశైల క్షేత్రంలో భక్తుల రద్దీపై సీఎం చంద్రబాబు సమీక్ష**

**మెట్రో రైలు ప్రాజెక్టుకు పచ్చజెండా**

**విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం**

**క్షేత్రస్థాయిలో పర్యటించండి**

**వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి**



విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మెట్రో రైల్ ప్రాజెక్టులను చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

శ్రీశైల క్షేత్రంలో భక్తుల రద్దీ.. శివస్వాములపై లాఠీఛార్జ్ వివాదాల నేపథ్యంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఢిల్లీ నుంచి మంత్రులు, సీఎస్, డీజీపీలతో మిగతా 2లో

## మీరే డిసైడ్ చేసుకోండి



- పెంగ్విన్ పబ్లిషర్ ప్రకటనపై రాహుల్ గాంధీ
- ఎవరిది నిజమో మీరే నిర్ణయించుకోండి
- ఈ పుస్తకం విషయంలో పుస్తకం పబ్లిషర్ పెంగ్విన్ అయినా అబద్ధం చెప్పాలి, లేదంటే నరవణే అయినా అబద్ధం చెప్పి ఉండాలన్నారు.

ఇండియన్ ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ ఎం.ఎం.నరవణె మిగతా 2లో


### బోలేబాబా సంస్థకు అనుమతి ఇచ్చింది

## మీ ప్రభుత్వం కాదా?

**హెరిటేజ్ పెరుగు నాసిరకం.. నెయ్యిపై నారా ఆరోపణలు?**

ముఖ్యమంత్రి చంద్రబాబు.. దేవుడిని అడ్డుపెట్టుకుని కుట్రలో అబద్దాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి.

బరితెగించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూనే ఉన్నారని అన్నారు.



ముఖ్యమంత్రి చంద్రబాబు.. దేవుడిని అడ్డుపెట్టుకుని కుట్రలో అబద్దాలు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మిగతా 2లో

### 7,514 మంది ఉద్యోగులకు ప్రమోషన్లు, 20 ఫిబ్రవరి లోపు

## ఎంప్యానెల్ పూర్తి లక్ష్యం

**RTC పై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమీక్ష.**

RTC లో వివిధ విభాగాల్లో 7,673 పోస్టుల భర్తీకి ప్రభుత్వ అనుమతిపై ప్రతిపాదన

వివిధ విభాగాల్లో 7,673 పోస్టుల భర్తీకి ప్రభుత్వ అనుమతి కోరనున్నట్లు అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సచివాలయంలోని తన ఛాంబర్లో APSRTCలోని పలు అంశాలపై సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు.




రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సచివాలయంలోని తన ఛాంబర్లో APSRTCలోని పలు అంశాలపై మిగతా 2లో



## జిమ్మీ లాయ్‌కి 20 ఏళ్ల జైలు

### మీడియా మాజీ అధిపతికి హాంకాంగ్ కోర్టు శిక్ష


### ప్రభుత్వ వ్యతిరేక కుట్రలకు లాయ్‌ని సూత్రధారిగా పేర్కొన్న జడ్జీలు

చైనా కమ్యూనిస్ట్ ప్రభుత్వ విధానాలను తీవ్రంగా విమర్శించే ప్రజాస్వామ్య అనుకూల, హాంకాంగ్ మీడియా మాజీ అధిపతి జిమ్మీ లాయ్(78)కి 20 ఏళ్ల జైలు శిక్ష పడింది. దేశ భద్రతకు ప్రమాదం కలిగించేందుకు విదేశీ శక్తులతో చేతులు కలిపారని, విద్రోహ వార్తా కథనాలను ప్రచురించారని మిగతా 2లో

## ఉగ్రవాదులకు అనుకూలంగా బ్రిటన్ చట్టాలు?

బ్రిటన్‌లోని బర్మింగ్‌హామ్‌లో రాబోయే మే నెలలో నగర కౌన్సిలర్ ఎన్నికలు జరగనున్నాయి.

1999లో యెమెన్‌లోని బ్రిటీష్ కాన్సులేట్, ఓ మసీదు, స్విస్ హోటల్‌పై బాంబు దాడులు జరగ్గా.. వీటిలో భాగమైన షాహిద్ భట్ దోషిగా తేలాడు.



బ్రిటన్‌లోని బర్మింగ్‌హామ్‌లో రాబోయే మే నెలలో నగర కౌన్సిలర్ ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఇందులో ఓ ఉగ్రవాది పోటీ చేస్తుండటం మిగతా 2లో

## హిందూ మఠాలపై చంద్రబాబు రెడ్‌బుక్



- లడ్డూ వ్యవహారంలో ప్రజల్లో పలుచన కావడంతో తనకు మద్దతు పలకాలంటూ మఠాలకు ఆదేశాలు
- ఒత్తిడిచేసి పెద్ద జీయంగార్‌తో లేఖ విడుదల చేయించారు
- పెద్ద జీయంగార్‌పై కొద్దిరోజులుగా ఒత్తిడి

లడ్డూపై పవన్ వ్యాఖ్యలు నీచాతి నీచం.. గొడ్డు మాంసం తింటా అన్నాడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ప్రసాదం మిగతా 2లో

'కాగ్' లెక్కల ప్రకారం రాష్ట్ర పన్నుల రాబడి వృద్ధి కేవలం 1.97 శాతం మాత్రమేనని వెల్లడి
పన్నుల వసూళ్ల వృద్ధిలో 23 రాష్ట్రాల్లో ఏపీకి 22వ స్థానం లభించిందని ఎద్దేవా
అప్పులు, అవినీతి, కక్ష సాధింపుల్లోనే ఏపీ ప్రథమ స్థానంలో ఉందని తీవ్ర విమర్శ
వైసీపీ అధినేత జగన్ కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.
రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నప్పటికీ, ప్రభుత్వం మాత్రం తప్పుడు జీఎస్‌డీపీ (స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి) గణాంకాలతో ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు.
రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోందనే భ్రమ కల్పించేందుకే ఈ అబద్ధపు ప్రచారం చేస్తున్నారని జగన్ దుయ్యబట్టారు.
ప్రభుత్వం విడుదల చేసిన వివరాల ప్రకారం, 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ 11.75 శాతం వృద్ధి సాధించిందని, 2025-26లో ఇది 10.75 శాతంగా ఉంటుందని అంచనా వేస్తున్నట్లు పేర్కొనడాన్ని జగన్ తప్పుబట్టారు.
ఈ వృద్ధి రేటుతో దేశంలోనే మూడో స్థానంలో ఉన్నామని ప్రభుత్వం చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు.

### ఆ భ్రమ కల్పించేందుకే ఈ

## అబద్ధపు ప్రచారం

**ప్రచారం ఎక్కువ.. పని తక్కువ..**

**చంద్రబాబు ప్రభుత్వం జీఎస్‌డీపీపై తప్పుడు లెక్కలు చెబుతోంది**

**11.75 శాతం వృద్ధి అంటూ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోంది**

వైసీపీ అధినేత జగన్ కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నప్పటికీ, ప్రభుత్వం మాత్రం తప్పుడు జీఎస్‌డీపీ (స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి) గణాంకాలతో ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. రాష్ట్రం వేగంగా అభివృద్ధి మిగతా 2లో

ఆంధ్రప్రదేశ్ అట్టడుగు నుంచి రెండో స్థానంలో, అంటే 22వ ర్యాంక్‌లో నిలవడం సిగ్గుచేటని అన్నారు. ఇదే చంద్రబాబు '22వ ర్యాంక్ విజన్' అంటూ ఆయన సెటైర్లు వేశారు.



## సభకు రాకపోవడం ప్రజలను అవమానించడమే



- వైసీపీ ఎమ్మెల్యేలపై ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు తీవ్ర విమర్శలు
- చర్చలకు బదులు అరాచకానికే వైసీపీ అలవాటుపడిందని వ్యాఖ్య
- 151 నుంచి 11 సీట్లకు పడిపోవడమే వైసీపీ పాలనకు నిదర్శనం
- 22-ఏను అడ్డుపెట్టుకుని రైతులను వైసీపీ ప్రభుత్వం వేధించిందన్న కాల్వ మిగతా 2లో

## అనారోగ్యంతో బాధపడుతున్న వారికి పరామర్శ

బుగ్గన అర్జున్ అమర్నాథ్ రెడ్డి







**ప్యాపిలి ఫిబ్రవరి 10 (సీమ కిరణం న్యూస్) :** వివిధ కారణాలతో అనారోగ్యంతో బాధపడు తున్న పలువురు వైసిపి నాయకులను మంగళవారం మాజీ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్ అమర్నాథ్ రెడ్డి పరామర్శించారు. పట్టణంలో శివ, పెద్ద సుంకయ్య, బోరెడ్డి కృష్ణారెడ్డి తో పాటు మండలంలోని చంద్ర పల్లి మాధవరం గ్రామాల్లో పలు కుటుంబాలను మండలంలోని వారి ఇండ్లకు వెళ్లి అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించి ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని కోరారు. ఏ అవసరం వచ్చిన తనకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆయన వెంట స్థానిక వైసిపి నాయకులు నాయకులు మెట్టు వెంకటేశ్వర రెడ్డి, పోతుదొడ్డి కృష్ణమూర్తి, బోరెడ్డి పుల్లారెడ్డి,చిన్న సుంకయ్య, గడ్డం భువనేశ్వర్ రెడ్డి, బోర్ర మల్లికార్జున రెడ్డి, మస్తాన్ ఖాన్, భాస్కర్ రెడ్డి సోమశేఖర్, కొండయ్య, ప్రభాకర్ రెడ్డి, నాగరాజు, పాండు, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

## మానవతా దృక్పథంతో స్పందించిన ఎమ్మెల్యే కోట్ల





**డోన్ టౌన్, ఫిబ్రవరి 10,(సీమ కిరణం న్యూస్) :** అసెంబ్లీ సమావేశాల సందర్భంగా విజయవాడకుప్రయాణమవుతున్న డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి మార్గమధ్యంలో తమరాజు పల్లె సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదాన్ని గమనించారు. ప్రమాదంలో సిమెంట్ నగర్‌కు చెందిన ఒక పూజారి తీవ్రంగా గాయపడి రోడ్డుపై అపస్మారక స్థితిలో ఉన్న విషయాన్ని గుర్తించిన ఎమ్మెల్యే వెంటనే తన వాహనాన్ని నిలిపి సహాయక చర్యలు ప్రారంభించారు. మానవతా దృక్పథంతో స్పందించిన ఎమ్మెల్యే ఎటువంటి ఆలస్యం చేయకుండా అంబులెన్స్‌ను పిలిపించి, గాయపడిన పూజారిని తక్షణమే సమీపంలోని ఆసుపత్రికి తరలించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి, బాధితుడికి అత్యుత్తమ వైద్య చికిత్స అందించాలని, అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు కల్పించాలని స్పష్టంగా ఆదేశించారు.బాధితుడి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, పూర్తిగా కోలుకునే వరకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని వైద్యులకు సూచించారు. అసెంబ్లీ పనుల కోసం ప్రయాణంలో ఉన్నప్పటికీ, ఒక ప్రాణాన్ని కాపాడేందుకు సమయాన్ని వెచ్చించిన ఎమ్మెల్యే మానవీయతకు స్థానిక ప్రజలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధిగా మాత్రమే కాకుండా, సామాజిక బాధ్యత కలిగిన నాయకుడిగా ఆయన చూపిన ఈ స్పందన అందరికీ ఆదర్శంగా నిలిచిందని పలువురు కొనియాడారు.

## సమ్మెకు ఏకమవుతున్న చిరు వ్యాపారులు

సుంకాల రద్దు, మార్కెట్ వసతుల కల్పన కోరుతూ విజ్ఞప్తి




**వెల్దుర్తి, ఫిబ్రవరి 10, (సీమకిరణం న్యూస్) :** కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గమైన వెల్దుర్తి ఏఐటీయూసీ అనుబంధ చిన్న వ్యాపారస్తులు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వెల్దుర్తి ఏఐటీయూసీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈనెల 12న దేశ వ్యాప్తంగా జరగనున్న జాతీయ సమ్మెకు వెల్దుర్తి వీధి విక్రయ వ్యాపారస్తుల సంఘం పెద్ద ఎత్తున పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని చిన్న వ్యాపారస్తుల జిల్లా కమిటీ సభ్యుడు కె. రామాంజనేయులు వ్యాపారస్తులను కోరారు. ఈ సందర్భంగా చిన్న వ్యాపారస్తులు సంఘం మండల కార్యదర్శి అనిల్ మాట్లాడుతూ వెల్దుర్తి వారం సంత మార్కెట్‌లో రోజువారి చిరు వ్యాపారస్తులు సుంకాలు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అందువల్ల ఈ సుంకాలను పూర్తిగా రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. తోపుడు బండ్లపై వీధుల్లో తిరిగే వ్యాపారస్తులు, వారం సంతలో వ్యాపారం చేసే వారు తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని, చిన్నపాటి వర్షం వచ్చినా కూరగాయలు తడిసి ముద్దై వ్యాపారస్తులకు నష్టం కలుగుతోందని తెలిపారు.మార్కెట్‌లో సరైన వసతులు లేకపోవడం వల్ల చిరు వ్యాపారస్తులు తీవ్ర కష్టాలు పడుతున్నారని పేర్కొన్నారు.ప్రజలకు, వ్యాపారస్తులకు ఇబ్బంది లేకుండా అవసరమైన వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు మాధవస్వామి, చిన్న వ్యాపారస్తులు సంఘం నాయకులు బషీర్, వెంకటేష్, దాసరి వెంకటేశు, బుడగ జంగాల వ్యాపారస్తులు మరియు వివిధ వృత్తులకు చెందిన వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## సామాన్య భక్తులకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలి

రాష్ట్ర దేవాదాయ శాఖ
మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి
భక్తులు భద్రత విషయంలో, సౌకర్యవంతమైన
దర్శనం అందించడంలో రాజీపడే ప్రసక్తే లేదు
దేవాదాయ శాఖ అధికారులు ఇతర
శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలి
ఆలయ పరిసరాలు ఎల్లప్పుడూ
పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి
ఆలయలలో ఉత్సవాలు ఇతర
కృతువులను, వైదిక ఆగమాలు వైదిక పరమైన అంశాల్లో
అధికారుల జోక్యం ఉండకూడదు





**అమరావతి బ్యూరో, ఫిబ్రవరి 10, (సీమకిరణం న్యూస్) :** రాష్ట్ర వ్యాప్తంగా రానున్న మహా శివరాత్రి పర్వదినాన్ని దృష్టిలో పెట్టుకుని శ్రీశైలం సహా వివిధ శైవ క్షేత్రాల్లో భక్తుల రద్దీ, వసతులు, ఏర్పాట్లపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న శైవ క్షేత్రాలతో పాటు శ్రీశైలం మల్లికార్జున స్వామి దేవస్థానం, శ్రీకాళహస్తి, కోటప్పకొండ వంటి ప్రధాన ఆలయాలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రధాన ఆలయాల్లో భక్తుల రద్దీ, సౌకర్యాలపై మంత్రి ఆనం సమగ్రంగా రివ్యూ చేశారు. దేవాదాయ శాఖ అధికారులు, జిల్లా యంత్రాంగం తీసుకోవాల్సిన చర్యలు, కల్పించాల్సిన సౌకర్యాలపై వీడియో కాన్ఫరెన్స్‌లో పలు సలహాలు, సూచనలు చేశారు. మహా శివరాత్రి నాటికి అన్ని శైవ క్షేత్రాల్లో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్నందున పటిష్ట చర్యలు తీసుకోవాలని మంత్రి ఆనం అధికారులను ఆదేశించారు. దేవాదాయ శాఖ, పోలీస్ శాఖ, జిల్లా కలెక్టర్లు పూర్తి సమన్వయంతో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఏర్పాట్లు, వసతులపై నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, ముఖ్యంగా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు త్వరితగతిన దర్శనం పూర్తయ్యేలా, వసతి సదుపాయాలు సకాలంలో లభించేలా కార్యచరణ అమలు చేయాలని దేవాదాయ శాఖ అధికారులకు మంత్రి ఆదేశించారు. దీక్షలు, మాలధారణలతో ఎంతో కష్టపడి ఆలయాలకు వచ్చే భక్తులను అగౌరవపరిచేలా లేదా ఇబ్బందులకు గురిచేసేలా ఎవరూ వ్యవహరించకూడదని స్పష్టం చేశారు. రోజురోజుకూ ఆలయాల్లో పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, మహా శివరాత్రి వంటి కీలక సందర్భాల్లో అన్ని విభాగాలు పూర్తి సమన్వయంతో పనిచేయాలని మంత్రి ఆనం పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల నిర్వహణలో దేవాదాయ శాఖ బాధ్యత మరింత ఎక్కువగా ఉంటుందని తెలిపారు. భక్తులకు గౌరవ మర్యాదల విషయం లో, సౌకర్యవంతమైన దర్శనం ఏర్పాట విషయంలో రాజిపడే ప్రసక్తి లేదని మంత్రి ఆనం స్పష్టం చేశారు. అలాగే ఆలయ ఆచార వ్యవహారాల్లో అధికారులు జోక్యం చేసుకోరాదని, పారిశుధ్య పనులు నిరంతరం చేపట్టి ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, భక్తులకు అవసరమైన పాలు, బిస్కెట్లు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అలాగే ఇప్పటికే దేవాదాయ శాఖ కమిషనర్ జారీ చేసిన యస్ ఓ పి లను తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఆనం మరికొన్ని కీలక సూచనలు చేస్తూ, భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, రద్దీ నియంత్రణకు స్పష్టమైన ప్రణాళికలు అమలు చేయాలని, ప్రసాదం పంపిణీ ఎక్కడా ఆలస్యం కాకుండా సక్రమంగా జరగాలని ఆదేశించారు. పారిశుధ్య పనులు ఎప్పటికప్పుడు చేపట్టి ఆలయాల్లో పరిశుభ్ర వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మహా శివరాత్రి ఏర్పాట్లలో టెంపుల్ ఆఫీసర్లు, ఫెస్టివల్ ఆఫీసర్లు VIP\తో పాటు సామాన్య భక్తులకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, వారికి కేటాయించిన సమయాల్లోనే దర్శన ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆనం సూచించారు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశించినట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ హరి జవహర్ లాల్, దేవాదాయ శాఖ కమీషనర్ కే.రామచంద్ర మోహన్, రిజినల్ జాయింట్ కమీషనర్లు, డిప్యూటీ కమిషనర్ లు జిల్లా మరియు దేవాదాయ శాఖ అధికారులు, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రధాన శైవ క్షేత్రలలో ఉన్న కార్యనిర్వాహణాధికారులు పాల్గొన్నారు.

## డోన్ లో ఇంటింటికి కమిషనర్ అట్ యువర్ డోర్ స్టెప్ కార్యక్రమం







**డోన్ టౌన్, ఫిబ్రవరి 10,(సీమ కిరణం న్యూస్):** కమిషనర్ అట్ యువర్ డోర్ స్టెప్ అనే కార్యక్రమంతో డోన్ పట్టణంలోని 16 సచివాలయాలకు ప్రతి రోజు ఒక సచివాలయం చొప్పున ఆ వార్డులలోని ప్రజల ఇంటింటికి స్వయంగా మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ వెళ్తూ స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు, మున్సిపల్ కమిషనర్ ఇంటింటికి రావడంతో ప్రజల నుంచి సమస్యలు వెళ్ళు వెతుతున్నాయి, సమస్యలను తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ దగ్గరుండి డ్రైనేజ్ సమస్యలను తీర్చారు, వార్డు సచివాలయం సిబ్బంది ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తీర్చే మార్గంగా చర్యలు తీసుకోవాలని, మున్సిపాలిటీ తరఫున ఎటువంటి సమస్యలు ఉండకూడదని ప్రజల సమస్యలను తీర్చడంలో అలసత్వం చూపించిన ఉద్యోగులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. వార్డు సచివాలయం ఉద్యోగి ఎవరు ఏ బాధ్యతలు నిర్వహిస్తారు అనే సమాచారాన్ని ప్రతి ఇంటి దగ్గర పాంప్లెట్ రూపంలో అతికించి వార్డు లోని ప్రజలు నేరుగా సచివాలయం ఉద్యోగులకు సమస్యలు ఫోన్ ద్వారా తెలుపవచ్చని ఉద్యోగి రెస్పాన్స్ కానీ యెడల టోల్ ఫ్రీ నెంబర్ మరియు మున్సిపల్ కమిషనర్ నెంబర్ లను ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం మున్సిపల్ శానిటేషన్ సిబ్బందికి గ్లౌస్, బూట్లు,



ఇతర వస్తువులను ఇచ్చారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేద్దాం బిజెపికి బుద్ధి చెప్పుదాం

కార్మికుల సమ్మె కు
సీపీఎం పార్టీ సంపూర్ణ మద్దతు







**డోన్ టౌన్, ఫిబ్రవరి 10,(సీమ కిరణం న్యూస్):** కేంద్ర కార్మిక సంఘాలు, అఖిల భారత రైతు కిసాన్ సంయుక్త మెర్చా ఆధ్వర్యంలో ఈనెల 12న తలపెట్టిన కార్మిక దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కు సీపీయం పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేశరు. ఈ సమ్మె లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి నక్కిశ్రీకాంత్,చిన్న రహిమాన్ పిలుపునిచ్చారు మంగళవారం రోజు పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుండి భారతదేశ కార్మిక వర్గం ప్రాణ త్యాగాలు పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలరద్దు వెనుక బిజెపి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్పొరేట్ శక్తుల కుట్ర దాగి ఉందన్నారు ఈ లేబర్ కోడుల వలన కార్మిక వర్గానికి ఎనిమిది గంటలు పని విధానం ఉద్యోగ భద్రత సంఘాలు పెట్టుకునే అధికారం సమ్మె హక్కు లాంటి అనేక హక్కులు కోల్పోయి యజమానులకు కార్మికులను బానిసలుగా మార్చే ప్రమాదం ఉందన్నారు లేబర్ కోడ్ లు రద్దు అయ్యే వరకు పోరాటాలు కొనసాగించాలని అన్నారు బిజెపి అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు పూర్తి అయిందని దేశంలో జరుగుతున్న రైతాంగ ఆత్మహత్యలను నివారించడంలో పూర్తిగా విఫలమైందన్నారు భారతదేశ వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలంటే రైతాంగ సమస్యల పరిష్కారం కావాలని రైతుల పండించిన పంటకు కనీసం మద్దతు ధర చట్టం పాటమెంటులో చేయాలని స్వామినాథ కమిటీ సిఫారాసులు అమలు చేయాలని డిమాండ్ చేశారు తక్షణమే జి రామ్ జి పథకాన్ని రద్దు చేయాలని 2005లో మహాత్మా గాంధీజాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని 100 రోజుల నుండి 200 రోజులకు పని దినాలు పెంచి ప్రతి కుటుంబానికి 600 వేతనం చెల్లించాలని కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని ఈనెల 12న జరిగే సారత్రిక సమ్మె లో పెద్ద ఎత్తున ఉద్యోగులు కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు ఈ సమావేశంలో రాజ్ కుమార్, ఖాజా పాల్గొన్నారు.

## 32 వ వార్డు లో రహదారి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే కోట్ల







**డోన్ టౌన్, ఫిబ్రవరి 10,(సీమ కిరణం న్యూస్):** డోన్ పట్టణంలోని 32వ వార్డు శ్రీనివాస నగర్‌లో ఉన్న రైతు మిత్ర కాలనీలో కాలనీవాసులు ఎదుర్కొంటున్న రహదారి సమస్యను గమనించిన డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి సంబంధిత మున్సిపల్ అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి రైతు మిత్ర కాలనీలో గ్రావెల్ రోడ్డు నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేశారు. ఈ రోడ్డు ఏర్పాటు కావడంతో కాలనీవాసులకు రాకపోకలలో ఏర్పడుతున్న ఇబ్బందులు తొలగిపోయాయి.ప్రజల సమస్యలపై వెంటనే స్పందిస్తూ, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే చొరవను కాలనీవాసులు ప్రశంసించారు. తమ సమస్యకు తీసుకున్న ఈ చర్యకు గాను ఎమ్మెల్యే కి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# అందరికీ అందుబాటులో బి.ఆర్.ఎస్ ఫంక్షన్ హాల్

ఫంక్షనల్ యజమాని ఎం. పరమేష్

**వెల్దుర్తి. ఫిబ్రవరి 10, (సీమకిరణం న్యూస్):** కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గమైన వెల్దుర్తి మండల పరిధిలోని బ్రహ్మగుండేశ్వర స్వామి ఆలయానికి అతి సమీపంలో వెయ్యి మందికి పైగా కూర్చొగలిగిన సౌకర్యవంతమైన విశాలమైన ఫంక్షన్ హాల్ బి ఆర్ ఎస్ ఫంక్షన్ హాల్ నూతనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫంక్షనల్ యజమాని ఎం పరమేష్ మాట్లాడుతూ ఫంక్షన్ హాల్ పర్యావరణాల నడుమ మహా పుణ్యక్షేత్రమైనటువంటి బ్రహ్మగుండేశ్వర స్వామి ఆశీస్సులతో బ్రహ్మగుండే శ్వర ఆలయానికి అతి సమీపంలో నిర్మించడం జరిగిందని, ఏదైనా ఫంక్షన్ కి వెయ్యి మందికి పైగా కూర్చోవడానికి విశాలంగా ఉంటుందని పెళ్లి కుమారుడికి మరియు పెళ్లి కుమార్తెకు వేరువేరుగా గదులు నిర్మించడం భోజనశాలలో (డైనింగ్ హాల్) లో ఒకేసారి 500 మందికి పైగా కూర్చుని భోజనాలు చేయడానికి సౌకర్యంగా నిర్మించామని వంటశాలలకు ప్రత్యేక గదులను నిర్మిస్తూ వంటలకు సంబంధించి తెచ్చుకున్న సరుకులను ఉంచుకోవటానికి సపరేటుగా స్టోర్ రూమ్ కలదని, అంతేకాకుండా పురుషులకు




మరియు స్త్రీలకు వేరువేరుగా బాత్రూంలను కట్టించడం జరిగిందని వివరించారు. ఫంక్షన్కు వచ్చిన అతిథులకు సపరేటుగా నాలుగు రూములను కూడా కట్టించామని వాటికి



ఫంక్షన్ హాల్ బుక్ చేసుకున్న వాళ్లు ఉచితంగా వాడుకోవచ్చని వివరించారు. పార్టీకు సైతం చాలా పెద్దగా ఉంటుందని పేద మరియు మధ్యతరగతి వాళ్లకు ఉన్నవారికి అందరికీ అందుబాటులో ఉండే ధరలో అన్ని సౌకర్యాలకు అనుగుణంగా ఉండేవిధంగా బ్రహ్మగుండ క్షేత్రానికి పక్కనే ఫంక్షన్ హాల్ నిర్మించామని తెలియజేశారు. ఎవరికైనా ఎటువంటి పెళ్లిళ్లకు, ఎంగేజ్మెంట్లకు, రిటైర్మెంట్ ఫంక్షన్లకు, ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలకు ఎటువంటి శుభకార్యాలకైనా బి ఆర్ ఎస్ ఫంక్షన్ హాల్ ఎల్లవేళలా మీకు అనుగుణంగా బాడుగకు ఇస్తున్నట్లు తెలిపారు.

# గ్యాస్ వినియోగదారులపై అదనపు భారం వద్దు

అదనపు వసూళ్లపై

ఫిర్యాదులు అందితే కఠిన చర్యలు

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**పెద్దకడబూరు, ఫిబ్రవరి 10 (సీమకిరణం న్యూస్):** గ్యాస్ వినియోగదారుల నుంచి ఎట్టి పరిస్థితుల్లోనూ అదనపు డబ్బులు వసూలు చేయకూడదని, వినియోగదారులకు నాణ్యమైన, పారదర్శకమైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి భారత్ గ్యాస్ మాధురి ఏజెన్సీ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం పెద్దకడుబూరు మండల కేంద్రంలోని భారత్ గ్యాస్ మాధురి ఏజెన్సీ పనితీరును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే గ్యాస్ సిలిండర్లు అందించాలని, హోమ్ డెలివరీ పేరుతో గానీ, ఇతర కారణాలతో గానీ వినియోగదారుల నుంచి అదనపు డబ్బులు అడిగినట్లు ఫిర్యాదులు ఎక్కడ రాకూడదని కలెక్టర్ భారత్ గ్యాస్ మాధురి ఏజెన్సీ వారిని హెచ్చరించారు. వినియోగదారుల సంతృప్తే లక్ష్యంగా పని చేయాలని, ప్రజల నుంచి మంచి ఫీడ్‌బ్యాక్ వచ్చేలా సేవలు మెరుగుపరచాలన్నారు. అదనపు వసూళ్లపై ఫిర్యాదులు అందితే సంబంధిత గ్యాస్ ఏజెన్సీలపై శాఖాపరమైన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. కార్యక్రమంలో ఆదోని ఇంచార్జి సబ్ కలెక్టర్ అజయ్ కుమార్, డిఎస్ఓ రాజా రఘువీర్, తహసిల్దార్ గీతా ప్రియదర్శిని, ఎంపీడీవో ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశించిన గడువులోపు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ డా.ఏ. సిరి.

**పెద్దకడబూరు ఫిబ్రవరి 10 (సీమకిరణం న్యూస్):** హౌసింగ్ లే ఔట్ లో చేపడుతున్న గృహ నిర్మాణాలను నిర్దేశించిన గడువులోపు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి హౌసింగ్ ఇంజినీర్ లను ఆదేశించారు. మంగళవారం పెద్దకడుబూరు మండల కేంద్రంలోని హౌసింగ్ లేఔట్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెద్దకడుబూరు మండల కేంద్రంలోని హౌసింగ్ లే ఔట్ లో ఆప్షన్--3 కింద చేపడుతున్న ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచడంతో పాటు పనుల్లో నాణ్యతను తప్పనిసరిగా మెయింటైన్ చేయాలని కలెక్టర్ కాంట్రాక్టర్ ను ఆదేశించారు. నాణ్యతలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. అనంతరం లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన రుణాలను సద్వినియోగం చేసుకొని ఇళ్ల నిర్మాణాలను ఆలస్యం చేయకుండా వెంటనే



ప్రారంభించి, నిర్ణీత సమయంలో పూర్తి చేసుకోవాలని సూచించారు. అధికారులు, కాంట్రాక్టర్లు, లబ్ధిదారులు సమన్వయంతో పనిచేస్తేనే ఇళ్ల నిర్మాణాల ప్రక్రియలో పురోగతి వస్తుంది కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ఆదోని ఇంచార్జి సబ్ కలెక్టర్ అజయ్ కుమార్,



హౌసింగ్ పిడి చిరంజీవి, తహసీల్దార్ గీత ప్రియదర్శిని, ఎంపీడీవో ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి, డ్రైనేజ్ సమస్యలను పరిష్కరిస్తాం





జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు, ఫిబ్రవరి 10 (సీమకిరణం న్యూస్):** పెద్దకడబూరు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో త్రాగునీటి, డ్రైనేజ్ సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. మంగళవారం పెద్దకడబూరు మండల కేంద్రంలోని ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పెద్దకడబూరు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ప్రజలతో మాట్లాడుతూ పెన్షన్ సరైన సమయానికి ఇస్తున్నారా, పెన్షన్ ఇచ్చే సమయంలో డబ్బులు వసూలు చేస్తున్నారా, గ్యాస్ సిలిండర్ బాయ్స్ సిలిండర్ డెలివరీ చేసే సమయంలో అదనపు డబ్బులు వసూలు చేస్తున్నారా, పారిశుద్ధ్య సిబ్బంది ఇంటికి వచ్చి చెత్త సేకరిస్తున్నారా, లేదా అని ఆరా తీశారు.. పెన్షన్ సరైన సమయానికి ఇస్తున్నారని, ఎలాంటి డబ్బులు అడగడం లేదని, చెత్త సేకరణ చేస్తున్నారని ప్రజలు కలెక్టర్ కు వివరించారు. త్రాగునీటి, డ్రైనేజ్, రోడ్ సమస్యలను పరిష్కరించాలని పెద్దకడబూరు ఎస్సీ కాలనీ గ్రామ ప్రజలు కలెక్టర్ ను కోరారు. అందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని కలెక్టర్ ఆర్ డబ్ల్యు ఎస్ అధికారిని ఆదేశించారు. ప్రజలు తన దృష్టికి తీసుకొని వచ్చిన సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ఆదోని ఇంచార్జి సబ్ కలెక్టర్ అజయ్ కుమార్, డి ఎస్ ఓ రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.

# తుది దశకు కార్యాలయ సామాగ్రి తరలింపు

నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్.

కొత్త కార్యాలయం నుండి సేవలు ప్రారంభం.

విలువైన సామగ్రి పర్యవేక్షణ బాధ్యత ఉద్యోగులకే.

**కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 10 (సీమకిరణం న్యూస్):** కర్నూలు నగరపాలక సంస్థ నూతన కార్యాలయం నిర్మాణంలో భాగంగా ఎన్ఆర్ పేటలోని ప్రస్తుత కార్యాలయాన్ని తాత్కాలికంగా వెంకటరమణ కాలనీలోని ఫ్రైడ్ ప్లాజాకు తరలించే ప్రక్రియ తుది దశకు చేరుకుందని కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. మంగళవారం పాత కార్యాలయం, తాత్కాలిక కార్యాలయాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఉద్యోగులు, ప్రజల సౌకర్యార్థం మంత్రి టీజీ భరత్ చొరవతో నూతన కార్యాలయ పనులు పునఃప్రారంభమయ్యాయని, రూ.28 కోట్ల వ్యయంతో చేపట్టిన నిర్మాణ పనులు 50 శాతం పైగా పూర్తయ్యాయని తెలిపారు. మూడు అంతస్తులతో నిర్మాణం జరుగుతోందని, ప్రస్తుత కార్యాలయాన్ని నూతన భవనంలో ఒక అంతస్తులో ఉంచడం వీలు కాదని, పైగా అక్కడ మిగిలిన పనులకు అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు. వెంటనే కూల్చివేత పనులు ప్రారంభించాల్సి ఉందని, తప్పనిసరి పరిస్థితుల్లో కార్యాలయాన్ని వెంకటరమణ కాలనీలో కొన్నేళ్లుగా నిరుపయోగంగా ఉన్న ఫ్రైడ్ ప్లాజాకు తరలించినట్లు వెల్లడించారు. తాత్కాలిక కార్యాలయంలో రూ.86 లక్షలతో భవన ఆధునికీకరణ పనులు చేపట్టినట్లు తెలిపారు. లిఫ్ట్ (ఎలివేటర్), ప్రజా మరుగుదొడ్లు, 11 గదుల్లో మరుగుదొడ్లు, 19 శీతలీకరణ యంత్రాల తరలింపు, 25 అల్యూమినియం తలుపులు, 25 కిటికీలకు ఇనుప గ్రిల్లు, ఫ్లోరింగ్, విద్యుత్ దీపాలు, ఫ్యాన్లు, అదనపు విద్యుత్ ప్లగ్ పాయింట్లు, మలమూత్ర శుద్ధి గుంత వంటి పనులు పూర్తి అయ్యాయని



తెలిపారు. ఏడాది తర్వాత నూతన భవనంలోకి వెళ్లే సమయంలో ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్న ఫ్రైడ్ ప్లాజా దుకాణాలకు డిమాండ్ పెరుగుతోందన్నారు. భవనాన్ని సరికొత్త సౌకర్యాలతో తీర్చిదిద్దడం ద్వారా నిరుపయోగంగా ఉన్న దుకాణాలను లీజుకు తీసుకునేందుకు పోటీ పెరుగుతోందని, ప్రజాధనం వృథా కాకుండా పటిష్ఠమైన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. తాత్కాలిక కార్యాలయం నుంచి ఇప్పటికే సేవలు ప్రారంభమయ్యాయని, కీలక దస్త్రాలు, సామాగ్రి భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఇవ్వడం మంచిది కాదనే ఉద్దేశంతో వాటిని ఉద్యోగుల పర్యవేక్షణలోనే నగరపాలక సంస్థ వాహనాల్లో సిబ్బందిచే తరలింపు చేపట్టినట్లు తెలిపారు. ఏళ్ల నాటి దస్త్రాలను విభాగాల వారీగా తరలిస్తున్నామని, దాదాపు సామగ్రి మొత్తం తరలించామని, మరో రెండు రోజుల్లో పాత కార్యాలయం పూర్తిగా ఖాళీ అవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మేనేజర్ ఎన్.చిన్న రాముడు, డిసిపి వెంకటరమణ, సూపరింటెండెంట్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాచలం



**ఫిబ్రవరి 10 (సీమకిరణం న్యూస్) :** వెంకటాచలం మండలంలోనీ మంగళవారం తిరుమలమ్మ పాలెం గ్రామంలో కొనచేను కాలువ పూడికను పెదిపిన భాస్కర్. ముంగర కిష్టయ్య రైతులనుప్రోత్సహించి పుడికనుతీయించి రైతులకు సక్రమంగా సాగునీరు అందే విధంగా కృషి చేశారు

## రాత్రిపూట వైఫై ఆన్ చేసి పడుకుంటే ఏమవుతుందో తెలిస్తే షాకే..



ఈ డిజిటల్ యుగంలో ఇంట్లో వైఫై తప్పనిసరిగా మారింది. ఇంట్లో కొద్ది సేపు వైఫై రాకపోతే దిక్కుతోచని పరిస్థితి. వర్క్ ఫ్రమ్ హోం చేసే వారి పరిస్థితి అయితే మరీ ఘోరంగా ఉంటుంది. అయితే రాత్రిపూట వైఫై ఆఫ్ చేయకపోతే ఏం జరుగుతుందో మీకు తెలుసా..? మన జీవితంలో వైఫై అనేది ఒక ముఖ్యమైన భాగం అయిపోయింది. కొద్దిసేపు వైఫై ఆగిపోయినా ఆగమాగం అవుతాం. అయితే రాత్రిపూట వైఫై ఆన్ చేసి పడుకోవడం సరైనదేనా? అనే సందేహాలు చాలా మందిలో ఉంటాయి. దీనిపై నిపుణులు ఏమంటున్నారో ఇప్పుడు తెలుసుకుందాం.

**రాత్రిపూట వైఫై ఎందుకు ఆఫ్ చేయాలి?**

చాలామందికి రాత్రిపూట సరైన నిద్ర పట్టకపోవడం, ఉదయం లేవగానే అలసటగా ఉండటం వంటి సమస్యలు ఎదురవుతుంటాయి. దీనికి కారణం మీ పక్కనే ఉండే వైఫై రౌటర్ కావచ్చునని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. వైఫై నుంచి వచ్చే సిగ్నల్స్ మన నిద్రను ప్రభావితం చేస్తాయని పలు పరిశోధనలు వెల్లడించాయి. నిద్రపై ప్రభావం: 2024లో ఆస్ట్రేలియాలోని %=వీ×ు% విశ్వవిద్యాలయం చేసిన ఒక నివేదిక ప్రకారం.. వైఫై దగ్గర నిద్రించే వారిలో 27 శాతం మందికి నిద్రలేమి సమస్య ఉందని తేలింది. అలాగే 2021లో ఎలుకలపై చేసిన ఒక పరీక్షలో, వైఫై సిగ్నల్స్ గాఢనిద్రను తగ్గిస్తాయని కనుగొన్నారు. ఆరోగ్యానికి లాభాలు: వైఫైను రాత్రిపూట ఆఫ్ చేయడం వల్ల మీ మెదడుకు విశ్రాంతి లభించడంతో పాటు నిద్ర బాగా పడుతుంది. ఇది మీ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. విద్యుత్, డేటా ఆదా: రాత్రిపూట వైఫై ఆఫ్ చేయడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలే కాకుండా, విద్యుత్, ఇంటర్నెట్ డేటా కూడా ఆదా అవుతాయి. అలాగే రౌటర్‌కు విశ్రాంతి లభించడం వల్ల దాని జీవితకాలం కూడా పెరుగుతుంది.

**వైఫై ఆఫ్ చేయకూడదు అనుకుంటే..**

ఒకవేళ మీ ఇంట్లో %జజుఎ% కెమెరాలు, స్మార్ట్ లైట్లు వంటివి ఉంటే రాత్రిపూట వైఫై ఆఫ్ చేయడం వల్ల అవి పనిచేయవు. ఇలాంటి సందర్భాల్లో ఒక మంచి పరిష్కారం ఉంది. మీ వైఫై రౌటర్‌ను బెడ్‌రూమ్‌లో కాకుండా దాని బయట పెట్టడం మంచిది. దీనివల్ల రేడియేషన్ ప్రభావం తగ్గుతుంది. వైఫై రేడియేషన్ వల్ల నేరుగా పెద్దగా హాని ఉండకపోయినా మంచి నిద్ర, ఆరోగ్యానికి రాత్రిపూట దాన్ని ఆఫ్ చేయడం ఒక మంచి అలవాటు. ఇది చిన్న మార్పు అయినా మీ ఆరోగ్యంపై పెద్ద ప్రభావం చూపుతుంది.

## చంపకుండానే 24 గంటల్లో ఎలుకలను తరిమికొట్టే సీక్రెట్.. తెలిస్తే షాక్ అవుతారు!



ఎలుకలు ఇంట్లో ఉంటే అవి చేసే చిలిపి పనులు, వాటి వల్ల కలిగే నష్టాలు చాలా ఇబ్బందిగా ఉంటాయి. ఇంట్లో ఉన్న ముఖ్యమైన పేపర్లు, బట్టలు వంటివి వాటి వల్ల పాడవుతుంటాయి. వాటిని చంపడానికి మందులు పెట్టడం చాలామందికి ఇష్టం ఉండదు. అలాంటి వారికి ఒక ఆయుర్వేద చిట్కా ఎంతో ఉపయోగపడుతుంది. ఎలుకలను చంపకుండానే ఇంట్లో నుంచి తరిమికొట్టే ఆ సులభ మార్గం ఏమిటో తెలుసుకుందాం. ఇళ్లలో ఎలుకల బెడద సర్వసాధారణం. ఎలుకలు గణేశుని వాహనంగా భావించడం వల్ల చాలామంది వాటిని చంపడానికి ఇష్టపడరు. అలాంటి వారికి ఎలుకలను చంపకుండానే ఇంటి నుండి తరిమికొట్టే ఒక ఆయుర్వేద పద్ధతి ఉంది. నిజానికి, ప్రముఖ గురువు ప్రభు రవి బాబా యూట్యూబ్ లో ఒక ఆయుర్వేద పద్ధతిని పంచుకున్నారు. దాని ప్రకారం 24 గంటలలోపు ఎలుకలు ఇంట్లో లేకుండా పోతాయని ఆయన పేర్కొన్నారు. ఈ చిట్కా ప్రభావవంతంగా ఉండటమే కాకుండా చాలా సులభం, చవకైనది. దీనికి ప్రత్యేకంగా ఏమీ కొనాల్సిన అవసరం లేదు.

**కావాల్సినవి:**

**ప్రభు రవి బాబా చెప్పిన పద్ధతికి కేవలం రెండు వస్తువులు కావాలి:**

ఒక పెద్ద బిర్యానీ ఆకు నెయ్యిజి నెయ్యి ఎలుకలను ఆకర్షిస్తుంది. బిర్యానీ ఆకు వాటికి ఇబ్బందిని కలిగిస్తుంది. ఈ పద్ధతి ఎలుకలను ఇంట్లో నుంచి బయటికి పంపిస్తుంది.

**ఉపయోగించే విధానం:**

మొదట, ఒక పెద్ద బిర్యానీ ఆకును ఏడు చిన్న ముక్కలుగా విరగ్గొట్టాలి. ఈ ముక్కల మీద కొన్ని చుక్కల నెయ్యి వేయాలి. ఎలుకలు ఎక్కువగా సంచరించే వంటగది, స్టోర్ రూమ్, డాబా లాంటి ప్రదేశాలలో ఈ నెయ్యి రాసిన ఆకులను పెట్టాలి.


**ఇది ఎలా పని చేస్తుంది:**

ఎలుకలకు నెయ్యి వాసన చాలా ఇష్టం. అది వాటిని వెంటనే ఆకర్షిస్తుంది. అవి ఆకులను తిన్నప్పుడు, ఒక వింత రుచిని గమనిస్తాయి. వాటికి అసౌకర్యంగా అనిపిస్తుంది. బిర్యానీ ఆకులలో కొన్ని రసాయనాలు ఉంటాయి. అవి ఎలుకల జీర్ణవ్యవస్థకు ఆటంకం కలిగిస్తాయి. ఇది ఎలుకలను నేరుగా చంపదు. కానీ, అవి అసౌకర్యంగా భావించి ఇంటి నుండి పారిపోతాయి. ఈ చిట్కా ఆయుర్వేద సూత్రాల ఆధారంగా చెప్పబడింది. దీనికి శాస్త్రీయ ఆధారం లేదు. పురాతన కాలం నుంచి ఇలాంటి ఇంటి చిట్కాలను ఉపయోగిస్తున్నారు.

**ఇవి కూడా గుర్తుంచుకోండి:**

ఎలుకలను తొలగించడానికి మీ ఇల్లు శుభ్రంగా ఉంచుకోవాలి. మిగిలిపోయిన ఆహారం, మురికి ఎలుకల సంఖ్యను పెంచుతాయి. వాటికి ఆహారం దొరికితే గూళ్లు కట్టుకుంటాయి. శుభ్రత వల్ల ఇంట్లో సానుకూల వాతావరణం ఏర్పడుతుంది.

## సెల్ పక్కకు పెట్టి ఈ సవాల్ స్వీకరించండి.. ఈ చిత్రంలోని 4 పదాలు 10 సెకన్లలో చెబితే మీరు మేధావి..



ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండటానికి వివిధ రకాల వ్యాయామాలు, యోగా అవసరం. అదే విధంగా మెదడును పదును పెట్టడానికి వ్యాయామం కూడా చాలా అవసరం. ఆప్టికల్ భ్రాంతులు వంటి చిత్రాలు మనసు ఆలోచన తీరుని పెంచడంలో సహాయపడతాయి. ఈ రోజు మేము మీ ముందుకు తీసుకువచ్చిన సవాలుకు సమాధానం కనుగొనడానికి కేవలం 10 సెకన్ల మాత్రమే సమయం. చిత్రంలో దాగున్న నాలుగు పదాలు మీ పిల్లలు కనిపెడితే మీరు మేథావి లెక్క.. ఈ రోజు సవాలు ఏమిటో తెలుసుకుందాం. సెల్ పక్కకు పెట్టి ఈ సవాల్ స్వీకరించండి..

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2018/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com